## నేడు విద్యుత్ వినియోగదారుల
# సమస్యల పరిష్కార వేదిక

**వికారాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త:**
విద్యుత్ వినియోగధారులు సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం శుక్రవారం ఉదయం 10.30 గంటల ఎండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వికారాబాద్ డివిజన్ ట్రాన్స్‌కో కార్యలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు డివిజనల్ ఇంజనీర్ టి.సంజీవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సి.జి.ఆర్.ఎఫ్ చైర్ పర్సన్, మెంబర్స్, టెక్నికల్ మెంబర్స్, ఫైనాన్స్ మెంబర్స్, క్న్యూమర్ ఎఫైర్స్ వారు హాజరవుతారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలు, బిల్లుల్లో హెచ్చుతగ్గులు విషయం పై ఫిర్యాదు చేసి తగు పరిష్కారం పొందవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మంత్రి మల్లారెడ్డి, కలెక్టర్ హరీష్‌లను కలిసిన నూతన అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మంత్రి మల్లారెడ్డిని, కలెక్టర్ హరీశ్‌లను మర్యాద పూర్వకంగ కలుసుకున్న జిల్లా నూతన అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 10, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు విచ్చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డిని, జిల్లా కలెక్టర్ హరీశ్‌ను జిల్లాకు నూతనంగ నియమితులైన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిషేక్ ఆగస్త్య కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగ వారిని కలుసుకున్నారు. గురువారం ఉదయం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా నూతన అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య వారిని కలుసుకున్నారు. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు,లోకల్‌బాడీస్)గా అభిషేక్ ఆగస్త్య (2020ఐఏఎస్) నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించిన సంగతి విధితమే. అయితే మంత్రి, కలెక్టర్, అదనపు కలెక్టర్ జిల్లా పరిస్థితి, పరిపాలనకు సంబంధించి వారు కలెక్టర్ ఛాంబర్‌లో చర్చించుకున్నట్లు తెలిసింది. అయితే కలెక్టరేట్‌లో గురువారం ఉదయం సమావేశం ఉందని మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్ కూడ ముందుగానే విచ్చేసినట్లు సమాచారం. అయితే సమావేశం అనివార్యకారణాల వల్ల రద్దు అయినట్లు తెలిసింది. నగరంలో అత్యవసర ప్రత్యేక సమావేశం ఉండటంతో వారు తిరిగి వెళ్లినట్లు దీంతో సమావేశం నిర్వహించలేదని స్పష్టం అవుతుంది.

# గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక కుంటుపడుతున్న పల్లెప్రగతి

- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచుల ఆవేదన...
- మహేశ్వరం సర్వసభ్య సమావేశానికి హాజరైన మంత్రి సబితాఇంద్రారెడ్డి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, నవంబర్ 10, (ప్రభాతవార్త) :**
గ్రామ పంచాయతీల్లో నిధుల్లేక పల్లె ప్రగతి కుంటుపడిందని, ఆరు నెలలుగా 15వ ఆర్థిక సంఘం నిధులు గత రెండు నెలలుగా ఎస్.ఎఫ్.సి నిదులు గ్రామ పంచాయతీలకు రావడం లేదని సిబ్బంది జీతాలు, కరెంటు బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి పూర్తిగా దిగజారిందని పలువురు సర్పంచులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో మొరపెట్టుకున్నారు. గురువారం మహేశ్వరం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కె.రఘుమారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిలు హాజరయ్యారు. గ్రామీణాభివృద్ధి పనులపై సమీక్ష జరుగుతుండగా అమీర్‌పేట సర్పంచి బి.శ్రీశైలంతో పాటు పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో నిధుల లేమితో అభివృద్ధి జరగడం లేదని రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి ఆదుకోవాలని, వడ్డీలకు అప్పులు తెచ్చి సిబ్బంది జీతాలు ఇయ్యాల్సి వస్తుందని మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి సబితారెడ్డి సమాధానమిస్తు ఆరు నెలలుగా కేంద్రం నిధులు విడుదల చేయడంలేదని, త్వరలో ఎస్.ఎఫ్.సి నిధులు మంజూరు చేసి గ్రామ పంచాయతీలను గట్టెక్కిస్తామని హామీ ఇవ్వగా, మండల పంచాయతీ అధికారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఇంటి పన్నులు వసూలు చేసి అభివృద్ధి చేయాలని సలహా ఇచ్చారు. గ్రామీణ మంచినీటి సరఫరా అంశంపై జరిగిన సమీక్షలో మంత్రి సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ఫిల్టర్ వాటర్ కంటే శ్రేష్టమైన మిషన్‌భగీరథ నీరని భగీరథ నీటిలో అధిక మినరల్స్ ఉంటాయని అన్ని గ్రామాల్లో భగీరథ నీటి వాడకం అవగాహన కల్పించాలని, అవసరమైతే కొన్ని రోజులు ఫిల్టర్ వాటర్ ప్లాంట్లను మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రభుత్వ భూముల్లోనే నర్సరీలు పెంచాలని, ప్రైవేటు స్థలాల్లో ఉన్న నర్సరీలను ప్రభుత్వ స్థలాల్లోకి మార్చాలని శాశ్వత నర్సరీలపై దృష్టి పెట్టాలని సర్పంచులను అధికారులను ఆదేశించారు. పశువుల ఆసుపత్రిల్లో మందుల కొరత ఉందని రైతులు ప్రైవేటులో మందులు కొనలేకపోతున్నారని నాగారం ఎంపీటీసీ కుండే వెంకటేష్ సభ దృష్టికి తెచ్చారు. మందుల కొరత నివారిస్తామని అదనపు నిధులు విడుదల చేసి పశు సంపదను కాపాడుతామని మంత్రి తెలిపారు. రైతు భీమాపై రైతాంగానికి అవగాహన కల్పించడంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ సభలు పెట్టి అవగాహన కల్పించాలని అన్నారు. డ్వాక్రా భవనాలకు నిధులు కేటాయిస్తున్నామని త్వరలో శ్రీశైలం - బెంగళూరు జాతీయ రహదారి మహేశ్వరం ద్వారా లింక్ కల్పించి రోడ్ల విస్తరణ చేపడతామని, రెండవ విడతలో మహేశ్వరం బైపాస్ రోడ్డుకు ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్.సునితా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ ఎం.పాండు యాదవ్, వైస్ ఛైర్మన్ డి.వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ మహ్మద్ అలీ, ఎంపీడీఓ బి.నర్సింహులు, ఎంపీటీసీ సభ్యులు వెంకటేష్, రాంరెడ్డి అనురాధ, సువర్ణ, హెచ్.చంద్రయ్య, టి.స్వప్న, సర్పంచులు కె.ప్రియాంక, బుగ్గని శంకర్, శ్లీవారెడి, ధామస్‌రెడ్డి, ఎం.రాజు, ఎం.సురేఖ, కె.అనిత, సాలీవీరానాయక్, మోతిలాల్, కె.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ

**బషీరాబాద్,నవంబర్ 10,ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి గురువారం నాడు బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్థానిక ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి,అన్వేష్ రెడ్డి మరియు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎస్పీ వెంబడి తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్,గ్రామీణ సిఐ రాంబాబు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి కొప్పు సుకన్య



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి కొప్పు సుకన్య భాష, సర్పంచ్ సరిత పండు రంగారెడ్డి

**యాచారం, నవంబర్ 10 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపిపి కొప్పు సుకన్య భాష పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నంది వనపర్తి, మంతన్ గౌరెల్లి, యాచారం, చింతపట్ల గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే రూ. 2060 మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిత పండు రంగారెడ్డి, ఎంపిటిసి లక్ష్మమ్మ, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, ఏవో సందీప్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపల్ అభివృద్ధి

-గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి



పైపులైను పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, నవంబర్ 10. ప్రభాతవార్త :**
మున్సిపల్ అభివృద్ధికి మంత్రి మల్లారెడ్డి సహకారంతో అహర్నిషలు కృషి చేస్తున్నామని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 13వ వార్డులో రూ. 4 లక్షల నిధులతో చేపడుతున్న నీటి పైపులైన్ పనులను గురువారం చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటిని అన్ని విదాలుగా అభివృద్ధి పరుస్తున్నామని, ప్రజలకు అవసరమగు మౌలిక వసతుల సమకూరుస్తున్నామని తెలిపారు. మంత్రి సహకారంతో మున్సిపాలిటిని అన్ని హంగులతో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, కౌన్సిలర్లు హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, కమిషనర్ రాములు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్యశిబిరం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :**
సున్నా నుంచి 18 సంవత్సరాల వయసు కలిగిన దివ్యాంగులైన చిన్నారులకు ఈనెల 18న కొత్తపేటలోని హోమ్ ఎయిడెడ్ పాఠశాలలో వైకల్య గుర్తింపు, ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రంగారెడ్డి జిల్లా డీఈఓ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్షా, అలింకో వారి ఆధ్వర్యంలో వైద్యాధికారుల చేత ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నాట్లు ఆయన పేర్కొన్నారు. శిబిరానికి హజరయ్యే దివ్యాంగులైన చిన్నారులు వారి సర్టిఫికెట్లు, ఫోటోలతో హాజరయ్యేలా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,విలీన విద్యాపర్యవేక్షకులు చోరవ తీసుకోవాలని ఆయన కోరారు. శిబిరానికి వచ్చేటప్పుడు ఆధాకర్ కార్డు జిరాక్స్, ఆధాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్(వైకల్యం 40 శాతం కన్న ఎక్కువగా ఉండాలి). సదరం సర్టిఫికెట్‌లేని వారు ప్రభుత్వ వైద్యుని వద్ద నుంచి సర్టిఫికెట్ పొంది దానిపైన మండల విద్యాధికారి లేదా ప్రధానోపాధ్యాయుల ద్వార ధృవీకరించిన పత్రాలు తీసుకురావాలి. వైకల్యం కనిపించే విధంగా రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా ఈ శిబిరానికి హాజరయ్యే వారు పూర్తి వివరాల కోసం సంబంధిత మండల విద్యాధికారులను గాని, విలీన విద్యాపర్యావేక్షకులను గాని సంప్రదించగలని ఆయన పేర్కొన్నారు.

# ఎంపిఓను బదిలీ చేయాలని తీర్మానం

- పట్టువీడని ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు
- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో గంటల పాటు వాడివేడి చర్చ..దద్దరిల్లిన వైనం
- మెజార్టీ సభ్యుల ఓటింగ్‌తో తీర్మానం ఆమోదం : ఎంపిపి
- ఎంపిఓకు మద్దతుగా సర్పంచుల బాయ్‌కాట్
- పంచాయతీ కార్యదర్శుల సంఘీబావం
- ఎంపిటిసిలకు,సర్పంచుల మధ్య వాగ్వాదం



శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,పాల్గొన్న ఎంపిడిఓ జి.వాణి,వైస్‌ఎంపిపి సుజాత



సర్వసభ్య సమావేశంలో ఎంపిఓ విషయంలో ఎంపిటిసిలకు,సర్పంచుల మధ్య వాగ్వివాదం జరిగి ఉద్రిక్తత చోటుచేసుకున్న దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 10, ప్రభాతవార్త**
శామీర్‌పేట మండల పరిషత్ అధికారి (ఎంపిఓ) సునితను బదిలీ చేయాలని సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేయాలంటూ పలువురు ఎంపిటిసిలు, కోఆప్షన్ పట్టుబట్టటంతో వాదోపవాదాలు,చర్చలు జరిగిన తరువాత మెజార్టీ ఎంపిటిసిల ఓటింగ్‌తో ఎట్టకేలకు ఎంపిఓను బదిలీ చేయాలని తీర్మాణం చేశారు. గురువారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్‌లో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. అధికారులు సకాలంలో రాకపోవటంతో ఆలస్యంగ సమావేశం ఆరంభమైంది. అయితే కొన్ని అంశాల చర్చ తరువాత ఎంపిఓను బదిలీ చేయాలని సభలో తీర్మాణం చేయాలన్న విషయాన్ని ఎంపిటిసిలు డి.సాయిబాబు చర్చకు తెచ్చారు. మెజార్టీ ఎంపిటిసిలు ఎంపిఓను బదిలీ చేయాలని కోరుతూ తీర్మాణం చేసినందున ఆ తీర్మాణం ఆమోదం పొందినట్లు ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,ఎంపిడిఓ జి.వాణిలు ప్రకటించారు. అయితే ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యుడు ఎంపిఓను బదిలీ చేయటానికి మండల సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేసిన తరువాతనే ఇతర ఎజెండా అంశాలపై చర్చకు వెళ్లాలని ఎంపిటిసిలు డి.సాయిబాబు, ఎస్.ఇందిర, కె.అశోక్, సగ్గ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు ముజీబ్‌లు పట్టుబట్టటంతో సర్వసభ్య సమావేశం వాడివేడిగ జరిగి దద్దరిల్లింది. గ్రామాల్లో నిధుల అవతవకల, అక్రమ నిర్మాణాల, అనుమతుల విషయంలో ఎంపిఓ పరిష్కారానికి స్పందించటం లేదని ఏడాది గడుస్తున్నా సమస్యలు పరిష్కారంలు కావటం లేదని ఎంపిటిసిల వినతులపై, పై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎంపిఓ స్పందన ఉండదని ఎంపిటిసిలను గుర్తించటం లేదని ఎంపిఓను బదిలీ చేయాలని పలువురు ఎంపిటిసి సభ్యులు,కోఆప్షన్‌సభ్యుడు ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిటిసిలు అయితే ఎంపిఓ సునితను మండలం నుంచి బదిలీ చేయటానికి తీర్మాణం చేయాలని ఎంపిటిసిలు పట్టుబట్టటంతో దీనిని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డితో పాటు పలువురు సర్పంచులు ఎంపిటిసి డి.సాయిబాబుతో పాటు పలువురి ఎంపిటిసిలతో వాగ్వివాదానికి వారు దిగారు. అయితే సర్వసభ్య సమావేశంలో ఎంపిఓకు మద్దతుగా ఎంపిటిసిల తీరును నిరసిస్తూ బైకాయిట్ చేస్తూ సర్పంచులు సభ నుంచి బయటకు బైకాయిట్ చేస్తూ వెళ్లారు. అదే విధంగ పంచాయతీ కార్యదర్శులు కూడ ఒక్క సారి లేచి ఎంపిఓను అకస్మాత్తుగ బదిలీ చేయాలని ఎంపిటిసిలు తీర్మాణం చేయాలని పట్టుబట్టటం పట్ల వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తూ గత 45రోజులగా నేషనల్ పంచాయతీ అవార్డుల ఎంపికలో ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులుగ బిజీగ ఉన్నామని అకస్మాత్తుగ ఎంపిఓను బదిలీ చేయాలని తీర్మాణం చేయటం బాధాకరమని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఎంపిపికి, ఎంపిడిఓకు వినతిపత్రంను అందజేశారు. అయితే ఎంపిపి, ఎంపిడిఓ, వైస్‌ఎంపిపి కూడ ఎంపిఓకు ఓ అవకాశం ఇవ్వాలని మరోసారి చర్చ చేద్దామని ఎంపిటిసిలను కోరినప్పటికీ వారు పట్టువీడక పోవటంతో తీర్మాణం చేయకతప్పలేదు. అయితే ఈ ఎంపిటిసిల కోరిక, ఒత్తిడి మేరకు ఎంపిఓ సునితను బదిలీ చేయాలని తీర్మాణం చేయటానికి ఎంపిడిఓ జి.వాణి ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఎంపిటిసిలుగా ఎంపిపి, వైస్‌ఎంపిపి కూడ ఓటింగ్‌లో పాల్గొనాలని ఎంపిటిసిలు కోరారు. ఇక తప్పని పరిస్థితిలో ఓటింగ్‌లో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి యెల్లు సుజాత, ఎంపిటిసిలు డి.సాయిబాబు, ఎస్.ఇందిర, కె.అశోక్, సగ్గ శ్రీనివాస్ ఆరుమంది కూడ తీర్మాణంకు అనుకూలంగ ఓటింగ్ చేయటంతో మెజార్టీ సభ్యుల తీర్మాణం మేరకు ఎంపిఓను బదిలీ చేయాలని ఆమోదం పొందినట్లు ఎంపిపి,ఎంపిడిఓ తెలిపారు. దీనికి ముందుగా హాజరైన ఇద్దరు ఎంపిటిసిలు అశోక్‌రెడ్డి, మౌనికలు మధ్యలోనే సభ నుంచి వెళ్లిపోవటం, లాల్‌గడిమలక్‌పేట్ ఎంపిటిసి ఎ.ఇందిర హాజరుకాలేదు. అయితే 9మంది సభ్యులలో 6మంది ఓటింగ్‌లో పాల్గొనటంతో తీర్మాణం ఎట్టకేలకు ఆమోదం పొందింది. అయితే ఎంపిఓ బదిలీ విషయం అందరిని సర్వసభ్య సమావేశంలో కుదిపేసింది. తాను బదిలీపై గౌరవంగ వెళ్లటానికి సిద్దంగ ఉన్నట్లు, అవకాశం ఇవ్వాలని ఎంపిఓ సునిత కోరినప్పటికీ ఎంపిటిసిలు,కోఆప్షన్ బదిలీపై పట్టువీడలేదు. ఆసరా ఫింఛన్లు మంజూరు చేస్తూ ఫింఛన్ కార్డులు ప్రభుత్వం అందజేసినట్లు, అయితే వారికి ఫింఛను రూపాయలు మాత్రం అందటం లేదని పలువురు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. బొమ్మరాసిపేట్‌లో ఆసరా ఫింఛన్ల పంపిణీలో 2016,3016 రూపాయలు ఇవ్వాల్సి ఉండగ, 2వేలు, 3వేలు మాత్రమే ఇస్తున్నారని 16రూపాయలు ఇవ్వటం లేదని ఎంపిటిసి ఇందిర సభలో ఫిర్యాదు చేశారు. అలియాబాద్‌లో ఆసరా ఫింఛన్ల లబ్దిదారులకు సౌకర్యాలు కల్పించటం లేదని ఎంపిటిసిలు సగ్గ శ్రీనివాస్, కె.అశోక్‌లు పేర్కొనటంతో సర్పంచు జి.కుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌లు స్పందించి సౌకర్యాలు ఉన్నట్లు, దగ్గర ఉండి ఇప్పిస్తున్నట్లు తెలిపారు. శామీర్‌పేటలో ప్రభుత్వ భూమి కబ్జా అవుతుందని సర్వే చేసి కాపాడాలని ఎంపిటిసి సాయిబాబు ఆర్ఐని కోరారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్య,రెవెన్యూ,గ్రామీణాభివృద్ధి అంశాలపై ముందుగ చర్చ జరిగింది. ఎంపిఓ బదిలీ విషయం రావటం తీర్మాణం చేయటంతో చివరకు ఆలస్యంతో అర్ధాంతరంగ సభను ముగించారు. దీనిలో పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# రూ.9.37 లక్షలతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

-మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత: చైర్మన్



పోచారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 10, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపాలిటీలో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.9.37 లక్షలు కేటాయించినట్లు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం చైర్మన్ కొండల్‌రెడ్డి అధ్యక్షన జరిగింది. ఈసందర్భంగా పట్టణంలోని పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు చర్చించి అవసరమైన తీర్మాణాలను చేశారు. ఎఫ్ఎస్‌టిపి ఏర్పాటు, వీదిదీపాల నిర్వహణ, పారిశుద్య కన్సర్వేటివ్ వస్తువుల కొనుగోలు కోసం రూ.9.37 లక్షలు సాధారణ నిధుల కేటాయింపుకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. అన్నోజీగూడ సర్వేనంబర్ 62 లోని ప్రభుత్వభూమిలో క్రీడాప్రాంగణం నిర్మాణానికి ఎకరం స్థలం మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదన పంపాలని తీర్మాణాన్ని ఆమోదించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి బూట్లు, చెప్పులు పంపిణీ చేశారు. ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ సురేశ్, వైస్‌చైర్మన్ నానావత్ రెడ్డియా, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ, బైర హిమ, మెట్టు బాల్‌రెడ్డి, బాలగౌని వెంకటేశ్‌గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్‌రావు, సామల శ్రీలత, సుర్వి రవీందర్‌గౌడ్, అబ్బవతి సరిత, సుర్వి సుధాలక్ష్మి, బద్దం మమత, కోఆప్షన్ సభ్యులు అక్రమ్ ఆలీ, మేనేజర్ నరసింహులు, ఏఈ నరేశ్‌కుమార్, అకౌంటెంట్ మునిం ఆహ్మద్, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తీగాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు



సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

**కొత్తూర్, నవంబర్ 10, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని తీగాపూర్ గ్రామంలో యాదవుల సంఘం, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మెండే కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కొత్తూర్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ పాల్గొని శ్రీకృష్ణుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి సదర్ ఉత్సహాలను ప్రారంభించారు. ఈ ఉత్సవాలల్లో భాగంగా దున్నపోతుల పూలదండలతో సుందరంగా అలంకరించి కొమ్ములకు రంగులు పూసి, వీధుల గుండా ఊరేగించారు. ఈ ఊరేగింపులో దున్నపోతులు తమ వెనుక కాళ్లపై పైకి లేచి నిలబడి ఉత్సహాలను వీక్షిస్తున్న ప్రజల్లో ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... శ్రీకృష్ణుని వంశస్థులైన యాదవ సామాజికవర్గానికి చెందిన ప్రజలంతా ఈసదరు ఉత్సాహాన్ని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహిస్తారన్నారు. అదేవిధంగా ఇక్కడ కూడా ఈఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారన్నారు. యాదవులు అన్ని రంగాల్లో సరైన అవకాశాలను చేజిక్కించుకుని గొప్పగా రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మెన్ ఈట గణేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలీ రవీందర్, తీగాపూర్ ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి, తీగాపూర్ సర్పంచ్ రమాదేవిరమేష్, తిమ్మాపూర్ ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, సాయిలుయాదవ్, బాలయ్యయాదవ్, రాఘవేందర్ యాదవ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# టిడి వాక్సీనేషన్‌ను పిల్లలందరు వేయించుకోవాలి

- షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ
- బూర్గుల మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో టీడీ వ్యాక్సినేషన్



చిన్నారులకు వ్యాక్సినేషన్ వేయిస్తున్న డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మీ

**షాద్‌నగర్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :**
చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకే ప్రభుత్వం టీడీ వ్యాక్యినేషన్ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, చిన్నారులు తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ తీసుకోవాలని షాద్‌నగర్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి అన్నారు. గురువారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని బూర్గుల మహాత్మ గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో టీడీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి హాజరై విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్ పై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ... టీడీ వ్యాక్సినేషన్ అంటే ఏమిటీ అనే దానిపైన విద్యార్థులకు వివరిస్తూ టీ అంటే టెటనస్ అని టెటనస్ వ్యాధి క్లోస్టీడియం టెటనై అనే బ్యాక్టీరియా వలన వస్తుందని, అదే విధంగా డీ అంటే డిప్తీరియా అని, డిప్తీరియా వ్యాధి కారినే బ్యాక్టీరియా డిప్తీరియా వలన వస్తుందని విద్యార్థులకు వివరంగా వివరించారు. టెటనస్ మరియు డిప్తీరియా వ్యాధులు రాకుండా నివారించాలి అంటే 10 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల లోపు ఉన్న విద్యార్థులందరు ఈ వ్యాక్సినేషన్ తప్పని సరిగా వేయించుకోవాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సబ్బుతో చేతులను శుభ్రంగా కడుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాస్, రెసిడెన్షినల్ పాఠశాల ప్రిన్సిపాల్ మంజుభార్గవి, హాస్టల్ ఏఎన్ఎం సుమతి, సబ్‌సెంటర్ ఏఎన్ఎంలు నిర్మల, నవనీత, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను కట్టి గ్రామాభివృద్ధికి సహకరించాలి

**-పంచాయితీ కార్యదర్శి ఈరంటి శ్రీనివాస్‌గుప్త**

**కొల్చారం, నవంబర్ 10 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను కట్టి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎనగండ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈరంటి శ్రీనివాస్‌గుప్త అన్నారు. గ్రామంలో ఇంటి పన్ను బకాయిలు రూ. 3 లక్షల వరకు ఉన్నాయని తెలిపారు. గురువారం మండల పరిధిలోని దుంపలకుంట్లలో ఈరంటి శ్రీనివాస్‌గుప్త ఇంటి పన్ను వసూలు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్నులు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు సహకరించి గ్రామంలో నూటికి నూరు శాతం ఇంటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని పంచాయతీ కార్యదర్శి ఈరంటి శ్రీనివాస్‌గుప్త సూచించారు.

## ఎమ్మెల్యే ఇంటి బంధుగా మారిన 'దళితబంధు'

**-ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పుర్రె మహేష్‌మాదిగ**

**కొల్చారం, నవంబర్ 10 ప్రభాతవార్త :** నర్సాపూర్ నియోజకవర్గంలో ఏడు మండలాలు ఉండగా అందులో ఆరు మండలాలకు దళితబంధు ఇచ్చి కొల్చారం మండలానికి ఇవ్వకపోవడం విడ్డూరమని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆరు మండలాలకే ఎమ్మెల్యేనా, కొల్చారం మండలానికి కాదా అని ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు పుర్రె మహేష్ మాదిగ ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొల్చారం మండలంలో ప్రజలు మీకు ఓట్లు వేయలేదా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు.దీనికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. దళితబంధు విషయంలో ఇప్పటికే ఆలస్యమైంది, ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. త్వరలో దళిత బంధు వర్తింపజేయాలని, లేకుంటే దళిత సంఘాలతో భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. దళిత బంధు ఇవ్వకుంటే కొల్చారం మండలంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి నిరసన సెగలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

## విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్



విద్యార్థులకు టీడీ వ్యాక్సినేషన్ వేస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులు 27 మందికి టీడీ వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెఫ్తీరియా, ధనుర్వాతం వ్యాధులు భవిష్యత్తులో రాకుండా టీడీ వ్యాక్సినేషన్ కాపాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మంజుల, సుధారాణి, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం



పశువులకు చికిత్సలు నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్య

**శివ్వంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పశువుల సంరక్షణ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ జె.సంధ్య అన్నారు. గురువారం తిమ్మాపూర్ గ్రామంలో పశువుల గర్భకోశ వ్యాధుల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సర్పంచి కొడకంచి అనూష అశోక్ గౌడ్ ప్రారంభించారు. శిబిరంలో 30 గేదెలు, 20 ఆవులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు చేయడం జరిగింది. అదేవిధంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ సంధ్య తెలిపారు. వాటితో పాటు రైతులకు పశువులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన అన్ని గ్రామాల్లో కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, వీసీవో వి. రమాదేవి, వీఏసీహెచ్ భాగ్యలక్ష్మీ, బాలయ్య, లక్ష్మయ్య, లక్ష్మణ్, శివశంకర్, గోపాలమిత్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు నెంబర్ ప్లేట్లు బిగించుకోవాలి : సిఐ

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 10 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా ప్రయాణిస్తున్నారని, వీరిని పట్టుకోవడానికి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీఐ మధు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని ప్రయాణించినట్లయితే క్రిమినల్ కేసులు నమోదవుతాయని, అలాగే నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనం నడిపిన వ్యక్తులపై కేసులు పెట్టి కోర్టులో ప్రవేశపెడతామన్నారు. వాహనదారులు వాహనాలకు నెంబర్‌ప్లేట్లు బిగించుకోవాలన్నారు. అలాగే ఎవరూ తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని ప్రయాణించకూడదని, మోటారు వాహన చట్ట నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గిట్టుబాటు ధర కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ధాన్యాన్ని తూకం వేస్తున్న దృశ్యం

**కొల్చారం, నవంబర్ 10 ప్రభాతవార్త:** పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కొనుగోలు కేంద్రాల నిర్వహణను నీరుగారుస్తూ కొందరు దళారులు కొనుగోలు కేంద్రాల వద్ద సన్న ధాన్యం కొనుగోలు చేస్తూ దళారీ వ్యవస్థకు తెర లేపుతున్నారు. కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కొందరు ప్రైవేట్ వ్యక్తులు రైతులతో మాట్లాడి సన్నరకం ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని గొలుసు కాంటాలతో కొనుగోలు చేసి అక్రమంగా మిల్లర్లకు పంపిస్తున్నారు. దీంతో ఐకేపీ కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్న సీఏ, కొందరు రైతులు తూకం వేస్తున్న కాంటాను ఆపి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఏ యశోద మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తులు కొందరు వచ్చి తమ కొనుగోలు కేంద్రంలో సన్న రకం వరి ధాన్యాన్ని కొంటున్నారని, దీంతో రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

### స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**కొల్చారం, నవంబర్ 10 ప్రభాతవార్త:** కొల్చారం మండలం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపోలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ హమాలి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం 26వ రోజుకు చేరింది. 26 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఐఎంఎల్ డిపోలో ఉద్యోగాలు పొందే వరకు ఉద్యమం ఆపేది లేదని హమాలీ ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సోమ నర్సింలు, బైకరి శ్రీకాంత్, తాటి నర్సింలు, రమేష్‌గౌడ్, ఇమ్రాన్ బాబా, కార్తీక్, మహేష్, వినోద్, బాబు పాల్గొన్నారు.



దీక్ష చేస్తున్న నిరుద్యోగ యువకులు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పిఏసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి, ఎంఎసి చైర్మన్ కొమురయ్య**

**తొగుట, నవంబర్ 10, ప్రభాతవార్త :** రైతులకు కనీస మద్దతు ధరను అందించడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగంచేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి,ఎంఎసి చైర్మన్ కొమురయ్య అన్నారు. మండల పరిధిలోని తొగుట, లింగాపూర్, వెంకటరావుపేట, లింగాపేట, పెద్దమాసాన్‌పల్లి గ్రామాల్లో గురువారం ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడంతో ఈ ప్రాంతం పచ్చని పంటపొలాలతో కళకళాడుతున్నాయన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో వరి పంట అధిక మొత్తంలో పండుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోస పోకుండా కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధరను పొందాలన్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా టిఆర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీశ్రేణులు శ్రీధర్, జహీర్, జీడిపల్లి రాంరెడ్డి, సిరినేని గోవర్ధన్‌రెడ్డి,కంకణాల నరసింహులు, శ్రీనివాస్‌రెడ్డి, ముగ్దుమ్ అలీ, కంది రామిరెడ్డి, యాదగిరి, కొండల్‌రెడ్డి, రజిత శ్రీశైలం, పాతుకుల లీలాదేవి వెంకటేశం, మంగ రేణుక నర్సింలు, మెట్టు వరలక్ష్మీ స్వామి, కలీమోద్దీన్, సుతారి లలిత రమేష్, సుమలత కనకయ్య, మల్లారెడ్డి, బక్క కనకయ్య, నారాయణరెడ్డి, నరేందర్‌గౌడ్, జహీర్, పర్శరాములు, భూపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సంతోష్, కిషన్, గంగారెడ్డి, రాజిరెడ్డి, సుదర్శన్, చంద్రయ్య, ఎల్లారెడ్డి, హన్మంతరెడ్డి, సత్యం, స్వామి, అశోక్, నర్సాగౌడ్, కనకయ్య, శ్రీనివాస్‌గౌడ్, రాజాం, బాలేష్ వెంకటేష్, ప్రశాంత్, గణేష్ పాల్గొన్నారు.



గ్రామ చిత్రపటం వేసి అవగాహన కల్గిస్తున్న విద్యార్థులు



ర్యాలీలో పాల్గొన్న బిజెపి నాయకులు

## కాగజ్ మద్దూర్‌లో రైతులకు పంటలపై అవగాహన

**నర్సాపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త:** మండలపరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ ఆఫ్ అగ్రికల్చర్ మంగళంపల్లి హైదరాబాద్ కళాశాల విద్యార్థులు, కృషి విజ్ఞాన్ సంస్థశిక్షణలో భాగంగా గురువారం రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. శిక్షణలో ఉన్న 11 మంది విద్యార్థులు కాగజ్ మద్దూర్‌లో మొదటగా పంచాయతీ వద్ద గ్రామ చిత్రపటాన్ని వేశారు. చిత్రపటాన్ని రైతులకు చూపిస్తూ గ్రామం స్వరూపం, విస్తీర్ణత, పంటల సాగుబడి తదితర విషయాలను తెలియజేశారు. అదేవిధంగా మట్టి రకాలు తెలియజేసి ఏయే పంటలు వేయాలో రైతులకు అవగాహన కల్గించారు. సేంద్రియ పద్ధతిలో సాగును ఏ విధంగా చేయాలో రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్,కృషి విజ్ఞాన సంస్థ శాస్త్రవేత్త శ్రీనివాస్, విద్యార్థులు అంకిత, శ్వేత,జబీనా, మేఘమాల, శిరిషా, హరిత, సింధూజ,అంజలి, రుచిత, వినీత. మనోంగ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిటిడిపిలో చేరిన మాజీ ఎంపిపి

**నర్సాపూర్, నవంబర్ 10 ప్రభాతవార్త:** మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ హనుమంత్ వెంకటరమణారావు టిటిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్‌భవన్‌లో ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో చేరారు. చంద్రబాబునాయుడు హనుమంత్ వెంకటరమణారావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనగాక పలువురు నాయకులు టిడిపిలో చేరారు. వారికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో టిటిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞారేశ్వర్ తో పాటు టిటిడిపి జిల్లా నాయకుల కొండికుమార్ , మీసాల కృష్ణ, మండల నాయకులు జన్ముల భూమేశ్, సంతోష్‌గుప్త, దుర్గయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో బిజెపి శ్రేణుల పాదయాత్ర

**పాపన్నపేట, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాపన్నపేటలో గురువారం భారతీయ జనతా పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు సంతోష్‌చారి మాట్లాడుతూ మూసివేసి ఉన్న ఎరువుల కర్మాగారాన్ని రైతులు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్రమోది రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ఈ నెల 12న పునరుద్దరించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఎరువుల కర్మాగారం పున:ప్రారంభం అయితే రైతులకు ఎరువుల కొరత ఏర్పడకుండా ఉంటుందని, పలితంగా పంటలు దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రధాన మోది నిర్ణయానికి కృతజ్ఞతగా ఒక కిటో మీటరు మేర పాదయాత్ర నిర్వహించినామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ, నరేష్, నాగేష్, శంకర్, కృష్ణయ్య, రామచంద్రం, ప్రకాష్, సయ్యద్ గౌస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**-ఒకరి పరిస్థితి విషమం**

**కొల్చారం, నవంబర్10 ప్రభాతవార్త:** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనగా ఒక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై దుంపలకుంట్ల సబ్ స్టేషన్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే సంగాయిపేట గ్రామానికి చెందిన ఫహీమ్ ద్విచక్రవాహనంపై దుంపలకుంట్ల నుండి సంగాయిపేటకు వస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుడు దర్జి రాజు క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించాడు.

## దుర్గమ్మ ఆలయంలో చోరీ

**మెదక్, నవంబర్ 10, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడిన సంఘటన చిన్నశంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన శివప్రసాద్ అమ్మవారి ఆలయంలో 15 సంవత్సరాలుగా పూజారిగా విధులు నిర్వహిస్తున్నాడు. నిత్యం ఉదయం 6:30 నుండి 11 గంటల వరకు ఆలయంలో పూజలు నిర్వహించి తాళం వేసుకొని వెళ్తారు. అలాగే గురువారం ఉదయం ఆలయానికి వెళ్లేసరికి గుడి ప్రధాన తలుపుల తాళం పగులగొట్టి ఉంది. ఆలయంలో ఉన్న బీరువాలోని అమ్మవారి అర తులం ముక్కుపుడక, అమ్మవారి విగ్రహం పైఉన్న అరతులం పుస్తెలు గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు గమనించారు. ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ సుభాష్‌గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. పూజారి శివప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గత రెండు సంవత్సరాలలో ఆలయంలో చోరీ జరగడం ఇది రెండవసారి. ఆలయాన్ని కొర్విపల్లి గ్రామానికి, మెదక్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్మించారు.

## నర్సాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ

**నర్సాపూర్, నవంబర్ 10, ప్రభాతవార్త:** రామగుండం ఎరువుల ఫ్యాక్టరిని ప్రధాని నరేంద్రమోడి ఈ నెల 12న ప్రారంభించి జాతికి అంకితం చేస్తున్న నేపథ్యంలో కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ తాలూకా ఇంచార్జీ సింగాయిపల్లి గోపి, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, బిజెపి నాయకుల వాల్దాస్ మల్లేష్‌గౌడ్, నాయకులు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నర్సాపూర్‌లోని బిజెపి కార్యాలయం నుంచి అంబెద్కర్ చౌరస్తా మీదుగా నర్సాపూర్ బస్టాండ్ ప్రధాన రోడ్డు వరకు సాగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 12 న రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్దరించి మళ్ళీ ప్రారంబించి జాతికి అంకితం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సాపూర్ తాలూకా ఇంచార్జీ సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ బిజెపి నాయకులు మురళీయాదవ్, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బిజెపి నాయకుల వాల్దాస్ మల్లేష్‌గౌడ్, జిల్లా ధ్రాన కార్యదర్శి సురేశ్, కౌన్సిలర్లఉగోడ రాజెందర్, ఎరుకలి యాదగిరి, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శి బాల్‌రాజు, బిజెవైఎం మండల అధ్యక్షులు అనిల్, పట్టణ బిజెవైఎం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ఎంపిపి కల్లూరి అనితశ్రీనివాస, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి**



వీరారెడ్డిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**రాయపోల్, నవంబరు 10, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ కల్లూరి అనితశ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి అన్నారు. గురువారం రాయపోల్ మండలపరిధిలోని ఎల్కల్, వడ్డేపల్లి, అనాజిపూర్, మంతూర్ అలాగే పిఎసిఎస్ ఆధ్వర్యంలో బేగంపేట, వీరారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్, మండల స్పెషల్ ఆఫీసర్ బాబునాయక్, ఆయా గ్రామ సర్పంచులు శ్యామలకుమార్, మద్ద ప్రవీణ్, ఒగ్గు కొమురయ్య,బచ్చు చంద్రశేఖర్, వెంకట్రాంరెడ్డి, శోభ, ఏపిఎం దుర్గాప్రసాద్, ఎంపీడీఓ మునయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఏఓ జగదీష్, ఎల్కల్ ఎంపీటీసీ పిట్ల చిన్న వెంకటయ్య, నాయకులు మల్లారెడ్డి, ఇప్ప దయాకర్, ఒగ్గు మల్లేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**-హుస్నాబాద్ సివిల్ జడ్జి శివరంజిని**

**అక్కన్నపేట, నవంబరు 10, ప్రభాతవార్త :** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ జూనియర్ సివిల్ జడ్జి శివరంజిని అన్నారు. గురువారం అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తల్లితండ్రులు చిన్నతనం నుండే పిల్లలను క్రమశిక్షణతో పెంచితేనే నేరాల నియంత్రణ సాధ్యమౌతుందన్నారు. పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా చూసుకోవాలి ్సన బాధ్యత తల్లితండ్రులపైనే ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి గంగాధరి సుగుణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం,న్యాయవాదులు కన్నోజు రామకృష్ణ, గుగులోతు జుమ్లానాయక్‌తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.



చట్టాల గురించి అవగాహన కల్పిస్తున్న జడ్జి శివరంజిని

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

**కొల్చారం, నవంబర్ 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ టీఎస్ కృషి చేస్తుందని మెదక్ జిల్లా అధ్యక్షుడు సబ్బని శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 317 జీవో ద్వారా కొంత మంది ఉపాధ్యాయులకు నష్టం జరిగిన మాట వాస్తవమేనని, వాటి పరిష్కారానికి తమ సంఘం ప్రభుత్వంతో చర్చలు జరుపుతుందని, సాధ్యమైనంత తొందరలో ఈ పరిష్కారానికి ఒకరూపం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల నవంబర్ నెలలో నాటికి పూర్తిగా చెల్లింపులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రమోషన్లు, బదిలీల విషయమై మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, హరీష్‌రావుతో రాష్ట్ర నాయకులు చర్చించారని, ఈ విషయంలోనూ కొద్ది రోజుల్లోనే స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు రామచంద్రచారి, పత్రికా సంపాదక వర్గ సభ్యులు అంతమ్మగారి వెంకటరామిరెడ్డి, రాష్ట్ర పీఆర్‌వో టీఎస్ అసోసియేట్ అధ్యక్షులు సీఎస్ కిషన్, మండల పీఆర్టీయూ అధ్యక్షులు గోపి, ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, కార్యదర్శి సంతోష్‌తో పాటు పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సబ్బని శ్రీనివాస్

# ముగ్గురు బైక్‌ల దొంగల అరెస్ట్

## -12 బైక్‌ల స్వాధీనం

**ఘట్‌కేసర్, నవంబర్ 10, ప్రభాతవార్త:** మోటార్‌సైకిళ్లను అపహరించుకుపోయి తప్పించుకు తిరుగుతున్న నిందితునితో పాటు ఇద్దరు బాలనేరస్థులను ఘట్‌కేసర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బైక్ చోరీల కేసు వివరాలను మల్కాజ్‌గిరి ఏసీపీ పి.నరేశ్‌రెడ్డి తెలిపారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు బైక్‌లు అపహరణకు గురయ్యాయి. ఈమేరకు ఘట్‌కేసర్ పోలీసులు రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలో గురువారం ఉదయం నిందితుడితో పాటు ఇద్దరు మైనర్ బాలురు అనుమానాస్పదస్థితిలో బైక్‌లపై వస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో వివిధ ప్రాంతాల్లో ముగ్గురు కలిసి 12 బైక్‌లను అపహరించుకుపోయినట్లు నిర్ధారణ కాగా మూడు బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈకేసులో నిందితుడు వన్నం సాయిచరణ్ (21) ఇంటి వద్ద 4 బైక్‌లు, బాలనేరస్థుడు-1 బోడుప్పల్ దేవే ందర్‌నగర్‌లో ఉంటుండగా అతని ఇంటి వద్ద 5 బైక్‌లను స్వాధీన పరచుకున్నారు. ఈకేసులో ముగ్గురు నిందితులు కూడా స్కూల్, కళాశాలకు వెళ్లడం మానేసి చెడువ్యసనాలకు అలవాటుపడి రోడ్లపై జులాయిగా తిరుగుతుండేవారని ఏసీపీ నరేశ్‌రెడ్డి తెలిపారు. బస్టాండ్లు, దుకాణ సముదాయాలు, మెట్రో స్టేషన్ల వద్ద పార్క్ చేసిన బైక్‌లను లక్ష్యంగా చేసుకొని నకిలి తాళం చెవిలతో తీసి బైక్‌లను అపహరించుకుపోయారని పేర్కొన్నారు. దొంగిలించిన బైక్‌లను ఎక్కడా విక్రయించకుండా తామే తిరిగి పెట్రోల్ ఆయిపోగానే వదిలేసి వెళ్లేవారని మరొక బైక్‌ను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నాలు చేశారని తెలిపారు. నిందితుడు సాయిచరణ్‌ను కోర్టుకు రిమాండ్ చేస్తామని ఇద్దరు బాలనేరస్థులను జువైనల్ హోమ్‌కు తరలిస్తామని తెలిపారు. ఈకేసులో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో అదనపు ఇన్‌స్పెక్టర్ ఈ.జంగయ్య కేసును దర్యాప్తు చేపట్టి క్రైమ్ ఎస్ఐ జె.అశోక్‌కుమార్, సిబ్బంది సహకారంతో కేసును చేదించి నిందితులను పట్టుకొని బైక్‌లను స్వాధీనం చేసుకున్నారని ఏసీపీ తెలిపారు.

## ముదిరాజ్ మహాసభ గోడ పత్రిక ఆవిష్కరణ

**మిరుదొడ్డి/నంగునూర్, నవంబరు 10,ప్రభాతవార్త:** మిరుదొడ్డిలో గురువారం ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో గోడపత్రికను అవిష్కరించారు. ముదిరాజ్ మహాసభను విజయ వంతం చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు తుమ్మల బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు దమ్ముగర్ కనకయ్య, మండల అధ్యక్షులు విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి గొట్టం రాధాకృష్ణ, ఎంపిటి సిలు నర్సింలు, సుగుణ, సత్యం,సర్పంచ్ సుగుణ, మాజీ సర్పంచ్ బిక్షపతి, శివయ్య, స్వామి, ప్రశాంత్, సంగం ప్రభాకర్, ఎల్లం, మహ ంకాళి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

ఈ నెల 21న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ అవిర్భావ దినోత్సవ వేడుకలతోపాటు మత్స్యకారుల దినోత్సవ మహాసభలను విజయవంతంగా నిర్వహించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి తుపాకుల బాల్‌రంగం, జిల్లా అధ్య క్షుడు బైరి శంకర్‌లు పిలుపునిచ్చారు. గురువారం నంగునూర్‌లో ముదిరాజ్ మహాసభ మండలస్థాయి సమావేశం పిల్లా నారాయణ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా సభ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో జెండా అవిష్కరణతో పాటు ర్యాలీ లు నిర్వహించి సంబరాలు జరుపుకోవాలన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయా లన్నారు. 18 యేండ్లు నిండిన ప్రతి మత్యకార బిడ్డలకు మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం ఉండేలా చూడాలన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మహాసభ యువత రాష్ట్ర కార్యదర్శి ధర్మ, నాయకులు నారాయణ, కొత్త ఎల్లం, నల్ల శ్రీకాంత్, స్వామి పాల్గొన్నారు.

## పేదలకు సేవచేయడానికి దాతలు ముందుకురావాలి

**చిన్నకోడూరు, నవంబర్ 10, ప్రభాతవార్త :** పేదలకు సేవ చేయడానికి దాతలు ముందుకు రావాలని జ్యోతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మంద పాండు, సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర అన్నారు. చిన్నకోడూరు ప్రాథమిక పాఠశాలలో గురువారం సిద్దిపేట జ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య దశ నుంచే కష్టపడి చదవడం నేర్చుకోవాలన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను జ్యోతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి తెల్జర్ శ్రీనివాస్, వేణు, ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, హెచ్ఎం ఉప్పల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రజిత, పంకజ, ఎస్ఎంసి చైర్మన్ భాస్కర్, విశ్రాంత ఉపాధ్యాయులు కానుగుల లక్ష్మయ్య, ఎండి.అజీజ్, హైస్కూల్ హెచ్ఎం సముద్రాల శ్రీనివాస్, వార్డుసభ్యులు, నాయకులు బంక చిరంజీవి, మల్లేశం పాల్గొన్నారు.

### ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడంలో సహాయపడుతుంది

**శామీర్‌పేట నవంబర్10,ప్రభాతవార్త :** ఆప్టమ్ గ్లోబల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద భాగస్వామ్యంతో తన మొదటి ఆప్టమ్ స్టార్టప్ స్టూడియో ఇండియా కోహార్ట్‌ను ప్రకటించింది.ఈ కోహార్ట్‌లో ఐదు హెల్త్ కేర్ స్టార్టప్‌లు ఉన్నాయి.మెడ్ టెల్ వారి రిమోట్ పేషెంట్ మానిటరింగ్ ప్లాట్ ఫారం ప్రొవైడర్లు,సభ్యుల కోసం రియల్ టైమ్ డేటా ఎనలిటిక్స్‌ని అందిస్తుంది.ఇది వ్యాధి దీర్ఘకాలిక సమస్యల నిర్వహణ మొత్తం జనాభా ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరచడంలో వారికి సహాయపడుతుంది.ఆప్టమ్ మరియు యునైటెడ్ హెల్త్ గ్రూప్‌లో భాగమైన ఆప్టమ్ స్టార్టప్ స్టూడియో ఆరోగ్య రంగంలోని అత్యంత క్లిష్టమైన సవాళ్లకు పరిష్కారాలను వెతకడం ద్వారా వాల్యూ డెలివరీని వేగవంతం చేయడంలో సహాయపడే సృజనాత్మక ఆలోచనలు స్టార్టప్‌లను గుర్తించాలని లక్ష్యంగా పెట్టుకుం ది. ఆప్టమ్‌లో భవిష్యత్తు సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలు సమాచారాన్ని అనుసంధానించడం ద్వారా ఆరోగ్య వ్యవస్థను ఆధునీకరించడానికి క్రమబద్ధీకరించడానికి ,సరళీకృతం చేయడానికి సహాయపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని మేము అభివృద్ధి చేస్తున్నామని పలువరు ప్రతినిధులు తెలిపారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌ను కలిసిన బిజెపి నాయకులు

**చార్మినార్,నవంబరు 10 ప్రభాతవార్త :** గోషామహల్ నియోజకవర్గం శాసన సభ్యులు టి.రాజాసింగ్‌ను గురువారం సీనియర్ బిజెపి నాయకు లు,వ్యాపారవేత్త సంజయ్ కుమార్ అగర్వాల్,చార్మినార్ నియోజకవ ర్గానికి చెందిన గోల్కొండ జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు నిత్యా పారిక్,బిజెపి నాయకులు నీలేష్ పారిక్‌తోతో పాటు పలువురు నాయకు లు కలిశారు. గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌కు బిజెపి నాయకులు సంజయ్ కుమార్ అగర్వాల్ దీపావళీ మిఠాయి అందజేశారు.ఈ సంద˘ర్భంగా వారు మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాష్ట్రంలో మరో నూతన పార్టీ

## "తెలంగాణ రక్షణ సమితి "గా ఆవిర్భావం

**హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రఏర్పాటు సాధనే ధ్యేయంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర సమితి ప్రస్తుతం బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందడంతో రాష్ట్రంలో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆపార్టీ ఆవిర్భావ సభను ఏర్పాటు చేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ పార్టీ అవశ్యకత గల కారణాలను వెల్లడించారు. వందలాదిమంది యువకుల ప్రాణత్యాగాలు, ఏళ్ల కొద్ది సాగిన తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అస్తవ్యస్తంగా ఉందని సత్యనారాయణ విమర్శించారు. ఉద్యమ ఆకాంక్షలల్లో ఒకటి కూడా నెరవేరలేదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సమితిని స్థాపించినట్లు పేర్కొన్నారు.

### శీతాకాలం కోసం అవసరమైన ఉపకరణాలు

**నాగారం నవంబర్10,ప్రభాతవార్త :** అమేజాన్ హోమ్ షాపింగ్ స్ప్రీతో శీతాకాలంలో తప్పనిసరిగా ఉండవలసినవి ఒకే చోట పొందండి కస్టమర్స్ ఉత్తేజభరితమైన ఆఫర్స్ హోమ్ ,కిచెన్ ఉపకరణాలైన ఎయిర్ ప్యూరిఫైర్స్,రూమ్ హీటర్స్,గీజర్స్,బ్లాంకెట్స్ ఇంకా ఎన్నో వాటిపై 70శాతం నవంబర్ 12 ,13 వరకు తగ్గింపుతో మరియు క్యాష్ బ్యాక్ కూపన్స్ పొందవచ్చుని చిల్డ్రన్స్ డే సమీపించడంతో తమ గది పాఠశాల అభిరుచులు కోసం వారికి అవసరమైన ప్రతిది కిడ్స్ కార్నివాల్ స్టోర్ నుండి కొనుగోలు చేసి వారిని ఆశ్చర్యరచండని వెల్లడించింది.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కవితాగోపాల్‌రెడ్డి

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 10,(ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వనంపల్లి గ్రామ సర్పంచ్ కవితాగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో ఉపాధి హామీ ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో జాబ్‌కార్డు కలిగి ఉన్నవారు ఉపాధి హామీలో పనులు చేయాలని అన్నారు. చిన్న సన్నకారు రైతులు తమ పొలాల్లో ఉపాధి హామీ ద్వార పనులను ఉచితంగా చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని రైతులు ఉపాధి హామీ పథకంలో భూ అభివృద్ధి పనులను ఉచితంగ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ తెలిపారు. చిన్న ఊటకుంటలు, ఫాంపాడ్లు, మొక్కల పెంపకం, పశువుల పాకలు, గొర్రెల పాకలు, కోళ్ల సెడ్లు తదితర పనులు చేసుకోవచ్చని తెలిపారు. ఉపాధి హామీలో చేసే పనులకు తప్పని సరిగా గ్రామసభ తీర్మాణం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజలు

-సురేష్‌కు అభినందనలు తెలిపిన అభిమానులు



వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న కౌన్సిలర్ సుమిత్ర సురేష్ దృశ్యం

**నాగారం నవంబర్10,ప్రభాతవార్త :** ఆయుష్యును పొడిగించి కాపాడినందుకు గురువారం వేణుగోపాల స్వామి దేవాలయంలో నాగారం మున్సిపాలిటీ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అన్నం రాజు సురేష్ తన సతీమణితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ శుభ సందర్భంగా అన్నం రాజు సురేష్ తన జీవిత యాత్రలో 50 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని 51వ. సంవత్సరంలో అడుగు పెట్టినందుకు పలువురు నాయకులు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి నవంబర్10,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన వట్టెల అంజమ్మ మృతి చెందాడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అందజేశారు. అదే విధంగా ఇటీవల మరణించిన కటికల కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి 3వేల రూపాయలను అందజేశారు.

**సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో :** రాంపూర్ గ్రామానికి చెందిన వట్టెల అంజమ్మ మరణించడంతో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కరణలకు 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి యాదయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు హరి మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలం యాదవ్, వార్డు సభ్యుడు ఆంజనేయులు, యాదగిరి కొమురయ్య, గణేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మొయినాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామ రెవెన్యూలోని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం కేజీరెడ్డి కళాశాల ఎన్ఎస్ఎస్ వారి తరుపున విజయ డయోగ్నోస్టిక్ సెంటర్‌వారు ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మాట్లాడుతూ.... చదువుతో పాటు ప్రతి ఒక్కరు సమాజం పట్ల, సమాజం కోసం కచ్చితంగా తమ వంతు బాధ్యత నేరవేర్చాలన్నారు, కళాశాలలో విద్యార్థుల కోసం నిత్యం పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అదేవిధంగా నిత్యం కళాశాల క్యాంపస్‌ను అందంగా ఉడ్చి, కళాశాల క్లాస్‌రూమ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే కార్మికులు వారి ఆరోగ్యసమస్యలను పట్టించుకోకుండా నిత్యం పనిలో నిమగ్నమై ఉంటున్నారని మా ఎన్ఎస్ఎస్ గ్రహించి, వారి కోసం ఉచ్చిత వైద్యశిభిరం నిర్వహించామన్నారు, మేము అడగగానే వెంటనే సంతోషంతో తమవంతు బాధ్యతగా విజయ డయోగ్నోస్టిక్ సెంటర్‌వారు రావడం చాల సంతోషంగా ఉందన్నారు, కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. విజయల త, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరియు కళశాల యాజమాన్యం పాల్గొన్నారు,

## వైఎస్ఆర్‌టిపి జెండా ఆవిష్కరణ

**తలకొండపల్లి నవంబర్10,ప్రభాతవార్త :** షర్మిల ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో వైఎస్ఆర్‌టిపి తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గం ఇంచార్జీ చీమర్ల అరున్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని అంతార్ గ్రామంలో పార్టీ జెండాను వైఎస్ఆర్‌టిపి నాయకులు ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి జగదీశ్వర్ , సేటు యాదన్న, కాశమ్మ తదితరులు షర్మిలమ్మ చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై వైఎస్ ఆర్‌టిపిలో చేరారు.



# మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## -ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

**తలకొండపల్లి నవంబర్10,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళలందరి సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండలంలోని మహిళా గ్రూపు సభ్యులందరితో సమావేశం నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ప్రభాకర్ ,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...మహిళలందరికి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా సభ్యురాలికి బ్యాంకు లింకింగ్ కింద స్త్రీ నిధి కింద లక్షల రూపాయల రుణం అందజేస్తున్నామన్నారు. తలకొండపల్లి మండలంలోని 925 గ్రూపు సంఘాలకు గాను ఇప్పటికే 277 గ్రామ సంఘాలకు రుణాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. మిగిలిన అన్ని సంఘాలకు విడతల వారీగా రుణాలు అందజేసేందుకు ప్రభుత్వం కృతనిచ్చేంత ఉందన్నారు. మహిళా సంఘం సభ్యులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మండలంలోని గ్రామ సంఘాలకు మంజూరైన 18కోట్ల 97 లక్షల రూపాయల చెక్కులను ,మండలానికి మంజూరైన మహిళా సంఘాలకు అందజేశారు. అంతకుముందు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ..మండలంలో అర్హులైన వారు చాలామంది ఉన్నా పెన్షన్లు ఇవ్వలేదని వారందరికీ పెన్షన్‌లు ఇచ్చేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రస్తుతం మహిళలకు ఇస్తున్న రుణాలు తక్కువగా ఉన్నాయని ఒక్కొక్క సంఘానికి 20నుంచి 50 లక్షల వరకు రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, డిఆర్డిఏ పిడి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దశరథ్ నాయక్, నాయకులు ఒరుగంటి వెంకటరెడ్డి, నరసింహ, ఏపిఓ శ్రీదేవి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మహేశ్వరి, జగన్ రెడ్డి, సర్పంచ్‌లు రమేష్, చంద్రయ్య, హైమావతి రమేష్, స్వప్న భాస్కర్ రెడ్డి, కుమార్, లక్ష్మి, చంద్రధన ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూకం శేఖర్, సజ్జు భాష, మహిళా సంఘం సభ్యురాలు ,సిబ్బంది, ఉన్నారు.

# అయ్యప్ప మాలధారణలతో ఆధ్యాత్మిక శోభ

**శంకర్‌పల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మున్సిపాలిటీలో ఎక్కడ చూసిన ఇప్పుడు అయ్యప్పమాలధారణ స్వాములే కనిపిస్తున్నారు. కార్తీకమాసం రాకమునుపే శంకర్‌పల్లి మున్సిపాలిటీలో చాలా మంది అయ్యప్ప మాలధారణలు వేసి తమతమ సన్నిధానాల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పూజలు చేస్తూ ఆధ్యాత్మిక శోభను తీసుకువస్తున్నారు. ముందునుంచి జిల్లాలో ఎక్కడ లేనంతగా శంకర్‌పల్లిలో అయ్యప్పమాలధారణ స్వాములు చాలా ఎక్కువగా కనిపిస్తుంటారు. శంకర్‌పల్లిలో నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ పెద్ద దేవాలయంగా బ్రహ్మండంగా నిర్మిస్తున్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో ఆలయంలో మహాపడిపూజా కార్యక్రమం ఆద్యంతం కన్నులపండువగా ఆశేష భక్త జనావలి తరలివచ్చి భక్తి పారవశ్యంతో జరుపుకుని మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిపిస్తుంటారు. ఈపూజా మహోత్సవంలో భక్తులు పురప్రముఖులు వివిధ గ్రామాల ప్రజలు, అయ్యప్ప స్వాములతో పదివేలమంది హాజరవుతారు. ఈ సందర్భంగా గురుస్వాములు డాక్టర్ సంపత్‌కుమార్, సుధాకర్, వినోద్‌లు మాట్లాడుతూ....ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో 41రోజులు కఠిన నియమ నిబం ధనలతో భక్తి పూజా కార్యక్రమాలు చేస్తామని ఒంటిపూట భోజనంతో ఉపవాస దీక్షలు చేస్తామని మాలవేసిన ప్రతివారిని అయ్యప్పదైవంగానే చూస్తా మని చిన్న పెద్ద తేడా అనే లేకుండా అందరూ భగవత్ స్వరూపులుగా ఉంటారని శబరిమలై వెళ్లి స్వామి దర్శనం తదుపరి మాల తీసివేస్తామని ఈ నిబంధనలతో అందరి ఆరోగ్యం ఎంతో బాగుంటుం దని ప్రతిరోజు ప్రతి సమయంలో కూడా అయ్యప్ప నామస్మరణ చేస్తుంటామని దాంతో ఆయన కరు ణించి అన్ని విధాల భక్తులను ఆదుకుంటాడన్నారు. అలాగే సుమారు వేయి మంది వరకు మాలధారణ వేసుకుకుంటారని అందరూ కూడా అయ్యప్ప ఆలయంలో అన్నప్రసాదంలో పాల్గొంటారని ఈ సంవత్సరం జూలకంటి పాండురంగారెడ్డి గురుస్వామి అయ్యప్ప ఆలయంలో భక్తులందరికి అన్నప్రసాద సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అయ్యప్ప కృపాకటాక్షాలతో అందరూ చల్లగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో స్వాములు నర్సింహ్మారావు స్వామి, కృష్ణస్వామి, యాదయ్యస్వామి, స్వాములు తదితరులు ఉన్నారు.

## దుర్గాబాయి శిశు వికాసం కేంద్రంలో మహిళలకు ఉచిత శిక్షణ

**మొయినాబాద్, నవంబర్ 11, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూపరిధిలోని దుర్గాబాయి మహిళ శిశు కేంద్రం చిల్కూర్ నందు భ్యూటిషన్, టైలరింగ్, సెక్యూరిటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు దుర్గాబాయి శిశువికాస కేంద్రం జిల్లా అధికారి శైలజ కుమారి తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కోరకు ఆసక్తి కలిగిన వారికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు, ఆసక్తికలిగిన మహిళ అభ్యర్థులు సెక్యూరిటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోర్సుల కోరకు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని, ధరఖాస్తు దారులు తెల్లరేషన్ కార్డు, పదోవతరగతి నుండి హయర్ ఎడ్యూకేషన్ సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్ కార్డు, భ్యాంక్ పాస్‌బుక్, 4 పాస్‌పోట్ సైజ్ ఫోటోలు తీసుకోని రావాలని కోరారు, సెక్యూరిటి మరియు ఇన్‌ఫ్రస్ట్రక్చర్ లో శిక్షణ కార్యాక్రమాలు, బిఎస్ఎమ్, పరిశ్రమ, సైబర్ సెక్యూరిటి, ప్రాధమిక రూల్స్ మరియు మౌలిక సదుపాయాలు ఉంటాయాని తెలిపారు, సెక్యూరిటి మరియు ఇన్‌ఫ్రస్ట్రక్చర్‌లో శిక్షణ పోందిన వారికి కచ్చితంగా ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు, బ్యూటిషన్ మరియు టైలరింగ్ పై అసక్తి కలిగిన వారు వయస్సు 15 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు ఉండాలని, టైలరింగ్ కోరకు 7వ తరగతి పాస్ అయి ఉండాలని అన్నారు, వీరికి ముడు నెలల వరకు ఉచ్చిత హస్టల్ భోజనం కల్పిస్తామని అన్నారు, ఈ కోర్స 3 నెలలు వ్యవధిలో పూర్తిచేస్తామని తెలిపారు, వివరాల కోరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు 7660022524

## లక్కీడ్రా విజేతకు బహుమతి అందజేత



విజేతకు బహుమతి అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ 3వ వార్డులోని ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాణాసంచా దుకాణ లక్కీడ్రాలో విజేతగా నిలిచిన బిట్టుకు బహుమతి అందజేశారు. ఇక్కడి టి జంక్షన్‌లో శ్రీవర్ధన్ క్రాకర్స్ ఎడవెల్లి రమేశ్ ఆధ్వర్యంలో దీపావళీ సందర్భంగా బాణాసంచా విక్రయిస్తూ వెయ్యిరుపాయల కొనుగోలు చేసిన వినియోగదారులకు లక్కీకూపన్ అందజేశారు. ఈమేరకు లక్కీడ్రా తీయగా దమ్మాయిగూడకు చెందిన బిట్టు విజేతగా ప్రకటించి రిఫ్రిజిరేటర్‌ను బహుమతిగా ఇచ్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు విచ్చేసి లక్కీడ్రా తీసి విజేతను ప్రకటించి బహుమతి అందజేసి అభినందించారు. ఈస ందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులను నిర్వహకులు శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెడబోయిన వెంకటేశ్, సహకార సొసైటీ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, గట్టుమైసమ్మగుట్ట దేవాలయ డైరక్టర్ బొక్క జంగారెడ్డి, నాయకులు పల్లె విజయ్‌గౌడ్, బొక్క సుధాకర్‌రెడ్డి, బొక్క సుదర్శన్‌రెడ్డి, వాకిటి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడమే లక్ష్యం

**నాగారం నవంబర్10,ప్రభాతవార్త :** దేశంలో ఆసుపత్రుల వెలుపల సంరక్షణ విభాగంలో గుర్తింపు ఉన్న హెల్త్ టెక్ కంపెనీ హెచ్‌సిఎహెచ్ (గతంలో హెల్త్ కేర్ అట్‌హోమ్)భారతదేశంలో అతిపెద్ద జీరియాట్రిక్-సెంట్రల్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ సీనియారిటీని స్వాధీనపరుచుకుంటున్నట్లు నేడు ప్రకటించింది. దీనితో హెచ్‌సిఎహెచ్ తన ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ సేవలను కొత్త కంపెనీతో ఏకీకృతం చేస్తూ, వృద్ధులకు సంపూర్ణ శ్రేయస్సు, అవసరాల కోసం ఎండ్-టు-ఎండ్ సీనియర్ కేర్ సేవలను, జీరియాట్రిక్ సెంట్రల్ సేవలను మరింత మెరుగుపరచాలని యోచిస్తోంది. ఆర్‌పిజి గ్రూప్ యాజమాన్యంలోని సీనియారిటీ అతిపెద్ద వృద్ధాప్యం కేంద్రీకృత డిజిటల్ ప్లాట్‌ఫారాన్ని నిర్వహిస్తోంది. సీఈఓ వివేక్ శ్రీవాస్తవ మాట్లాడుతూ...మా పోర్ట్‌ఫోలియోను విస్తరించేందుకు మేము చాలా సంతోషిస్తున్నాము ఇది హెచ్‌సిఎహెచ్ తన ఉనికిని మెరుగుపరుచుకుంటూ వినియోగదారుల సంఖ్యను విస్తరించుకునేందుకు వృద్ధుల సంరక్షణ విభాగంలో ఆవిష్కృతంగా ఉన్న డిమాండ్లను పరిష్కరించుకునేందుకు అవకాశాన్ని అందిస్తున్నామన్నారు.

CLASSIFIEDS

వార్త VAARTHA CLASSIFIEDS

LOST OF DOCUMENT

★ K Veeraiah, S/o K Rajaiah(late), aged 74 years, B.H.E.L employee,lost "sale deed" document number 1898/96, dated 29/03/1996, plot number 522, admeasuring 223.98 sq.yds,sy nos 180 to 183 and 322, MIG colony, BHEL, lost the above said document on 07/11/2022 while traveling from yenkepalle to moinabad. Phone no:- 8332947401. (Ro.No.6144128)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శామీర్‌పేట, నవంబరు 10, ప్రభాతవార్త** లాల్‌గడిమలక్‌పేట్ ఫారెస్ట్ ప్రాంతంగ ఉన్న రాజీవ్‌రహదారిన గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెంది పడి ఉన్నట్లు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి-మజీద్‌పూర్ గ్రామాల మధ్య గల రాజీవ్‌రహదారి లాల్‌గడిమలక్‌పేట్ ఫారెస్ట్ గెస్ట్ హౌజ్‌వద్ద కరీంనగర్ నుంచి హైదరాబాద్ వెళ్లె రాజీవ్ రహదారి మార్గంలో (తుర్కపల్లి నుంచి మజీద్‌పూర్ వైపునకు) రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అయితే గుర్తు తెలియని వాహనం అతివేగంగ, అజాగ్రత్తగ వస్తూ ఢీకొనటంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### చలాన్లను చెల్లించి పెట్టి కేసులను పరిష్కరించుకోండి

**కొత్తూర్, నవంబర్ 10, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలక, మండల పరిధిలోని ప్రాంతాల్లో ప్రజలపై నమోదు కాబడిన ఈపెట్టి కేసులు, ఈచాలన్లను ఈనెల 11న, 12వ తేదీల్లో ఉదయం 9గంటల 30నిమిషాలకు షాద్‌నగర్‌లోని జెఎఫ్‌సీఎం కోర్టుల్లో కేసులు చాలాన్లు నమోదైన వారు వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీతో హాజరై సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎండీ సయ్యద్(9440717098), పోలీస్ కానిస్టేబుల్ సాయిచరణ్(9963537344) ల ను సంప్రదించి కోర్టు వారు వేసిన ఆపరాధారు సుమును చెల్లించి వారి పై నమోదైన ఈ పెట్టి కేసులు, ఈ చాలాన్లను తొలగించుకోగలరని కొత్తూర్ పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాల్‌రాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**నేడు హైకోర్టులో ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి అక్రమ ఆస్తులపై కేసు విచారణ**

**సైఫాబాద్, నవంబరు 10 ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ఎమ్మెల్యే జి.సునీతామహేందర్‌రెడ్డి అక్రమ ఆస్తులపై సిబిఐచే విచారణ జరిపించాలని హైకోర్టులో మహేష్ బి అనే సామాజిక కార్యకర్త రిట్ పిటిషన్ (నెంబరు-39322/2022) దాఖలు చేయడం జరిగిందని ఈ కేసును వాదిస్తున్న హైకోర్టు న్యాయవాది, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలిపారు. ఆలేరు నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు సునీతామహేందర్‌రెడ్డి గెలుపొందారని 2014, 2018లో జరిగిన ఎన్నికల సందర్భంగా నామినేషన్ల దాఖలలో రిటర్నింగ్ అధికారికి ఆమె ఇచ్చిన ఆస్తుల ఆఫీడివిట్‌లో తప్పుగా చూపించారని ఆరోపించారు. ఆమె, ఆమె భర్త పలు బినామిల పేర్లతో 400 కోట్లు రూపాయల విలువగల 200 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన వివరాలను ఎన్నికల ఆఫిడిట్‌లో వాస్తవాలు తెలియజేయకుండా దాచిపెట్టారని ఆయన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ విషయంలో ఆదే నియోజకవర్గంలో ఉన్న సామాజిక కార్యకర్త మహేష్ బి ఎమ్మెల్యే సమగ్ర అక్రమ ఆస్తుల వివరాలను సేకరించి ఆమెపైన కఠినంగా చర్యలు తీసుకోవాలని సిబిఐ జాతీయ డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారికి, యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ ఫిర్యాదులపై ఎవరూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. శుక్రవారం హైకోర్టులో వాదనలు జరుగుతాయన్నారు. ఈ ఎమ్మెల్యే మాత్రమే కాకుండా కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అవినీతి పరులుగా ఉన్న ఎంపిలు, ఎమ్మెల్యే, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఇతర రాజకీయ ప్రజా ప్రతినిధులంతా అక్రమార్జన చేస్తూ కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రజాస్వామిక వ్యవస్థను ఈ నేతలు ఖానీ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వీరి అక్రమాస్తుల మాఫియా చర్యలపై ఉన్నత న్యాయస్థానాలు స్పందించాలని కోరారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సిలివేరి వసంతరావు, అధికార ప్రతినిధి దేవునూరి శ్రీనివాస్, గ్రేటర్ అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జల వనరుల అభివృద్ధే మానవాభివృద్ధి

**చార్మినార్, నవంబరు 10 ప్రభాతవార్త :** బంగారం కంటే జలమే చాలా విలువైనదని, బంగారం మాదిరిగా జలాన్ని తయారు చేయలేమని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి.ప్రకాష్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల శతాబ్ది వేడుకల్లో భాగంగా ఆచార్య జయశంకర్ విభాగం ఆధ్వర్యంలో గురువారం సిటీ కళాశాలలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ-అవకాశాలు, సవాళ్లు, సవాళ్లపై శాస్త్రీయ పరామర్శ అన్న అంశంపై జరిగిప సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి వనరులను వినియోగించుకోవటంలో ప్రజలలో అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపా రు. జల వనరుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని, తెలంగాణలో గణనీయంగా పెరిగిన సాగు నీటి వనరుల వల్ల అరవై శాతం సాగుభూమి పెరిగిందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందనరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గొలుసు కట్టు చెరువులు పునరుద్ధరణ, వివిధ సాగు నీటి ప్రాజెక్టుల ద్వారా అధిక భూమి సాగులోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ సెంట్రల్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాణీ, ప్రభుత్వ సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బాలభాస్కర్, కళాశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు డా.జి.యాదగిరి, డా.రాజేందర్ సింగ్, డా.డి.టి. చారి, డా. సౌందర్య, ఆచార్య రేవతి, డా.బాల శ్రీనివాస్, డా. గోపాల సుదర్శనం, డా.వేణు, డా.పావనీ, డా.క్రిష్ణవేణి, లతారాణితో పాల్గొన్నారు.

## కార్మికులతో రాజకీయం చేస్తే సహించేది లేదు

-కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్



**తాండూరు టౌన్ నవంబర్10,ప్రభాతవార్త :** రాజకీయ ఎత్తుగడలో భాగంగా కార్మికులకు అన్యాయం జరిగితే సహించేదే లేదని కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తాండూర్ మున్సిపల్ వ్యవస్థ అధ్వానంగా తయారు అయ్యిందని చెప్పటానికి మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఈ నిరసన కార్యక్రమమే నిదర్శనమని పేర్కొన్నారు. చేసిన పనికి సరైన వేతనం ఇవ్వకుంటే ఎట్లా అని అస్సలు తాండూర్ మున్సిపల్ కమిషనర్ ,చైర్మన్ ఉన్నట్టా లేన్నట్టా రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు వేతనాలు ఒక్క విధంగా ఉంటే తాండూర్‌లో మరో విధంగా ఉందని దీనికి తోడు ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే సమస్యలను గాలికి వదిలేసి ఆయన హైదరాబాద్‌కే పరిమితం అవ్వడమే కాకుండా మున్సిపల్ విషయంలో ప్రతిది రాజకీయ ఎత్తుగడలతో కాలం గడుపుతున్నారు. ఏదిఏమైనా మున్సిపల్ కార్మికుల విషయంలో వారి జీతాలు, పీఆర్సీ అమలులో స్పష్టమైన హామీ వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మెల్యేను తాండూరులో అడ్డుకునే పరిస్థితి వస్తుందన్నారు. సమ్మెలో ఉన్న కార్మికులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రవి కుమార్, కావలి సంతోష్, అంకిత్, అనురాగ్, నారా అశోక్, సమ్మద్, జలాల్, ఖాయ్యుం, నాయకలు పాల్గొన్నారు.

## చెన్నారం మల్లప్ప గుడి దగ్గర వాటర్ ట్యాంకు ప్రారంభం



**తలకొండపల్లి నవంబర్10,ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం మల్లప్ప గుడి దగ్గర 5లక్షల 50వేల ఖర్చుతో 40వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకును కల్వకుర్తి ప్రశాంత్ నర్సింగ్ హోం వ్యవస్థాపకులు రాంరెడ్డి లయన్స్ ఐ హస్పిటల్ చైర్మన్ డాక్టర్ వి.దామోదర్ రెడ్డి సమకూర్చిన నిధులతో నిర్మించారు. ఈ ట్యాంకును గురువారం ఫాస్ట్ మల్లిపుల్ చైర్మన్ సందడి నరేందర్ రెడ్డి, మాజీ గవర్నర్ జీ చెన్న కిషన్ రెడ్డితో కలసి డాక్టర్ వి.దామోదర్ రెడ్డి ప్రారంభించారు. వేసవి కాలం సమిపిస్తున్న నేపథ్యంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు దాహార్తిని తీర్చిదానికి ట్యాంకును నిర్మించినట్లు డాక్టర్ దామోదర్ రెడ్డి అన్నారు. దైవ సన్నిదిలోనే మానసిక ప్రశాంతత శాంతి మార్గం లభిస్తుందని మానవ సేవే మాధవ సేవ అని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులందరనీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కౌసల్యామ్మ, పాండురంగా రెడ్డి, కమిటీ అధ్యక్షుడు పాండు శేఖర్ రెడ్డి, పెంటారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తాం



యూజీడీ పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, ప్రజాప్రతినిధులు

**శంకర్‌పల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త :** మాసానిగూడ గ్రామపంచాయతీలో ఎంపీపీ గోవర్దన్‌రెడ్డి గ్రామ సర్పంచ్ కొత్తపల్లి రాములు, ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వార్డు సభ్యులతో కలిసి నిధుల ద్వారా నూతన యూజీడీ పనులను ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామ ప్రజలు వెంకటయ్య, బ్రహ్మానందచారి, కరుణాకర్, యాదయ్య, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎబివిపి అలుపెరగని పోరాటం

**షాబాద్, నవంబర్ 10, ప్రభాతవార్త :** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ అలుపెరగని పోరాటాలు చేస్తుందని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ తెలిపారు. గురువారం ఏబీవీపీ షాబాద్ శాఖ నూతన కార్యవర్గాన్ని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. షాబాద్ నగర కార్యదర్శిగా కొమరబండ గ్రామానికి చెందిన కటకం ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల సమస్యలపై పోరాడుతామన్నారు. నాపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

**జిఎస్ వరదాచార్యులు, కె.ఎల్‌రెడ్డిలు నేటి తరం పాత్రికేయులకు ఆదర్శం**

**హైదరాబాద్, నవంబర్ 10,ప్రభాతవార్త:** సమాజంలోని సమస్యలను వెలికి తీసి, వాటి పరిష్కారానికి కృషి చేసిన జిఎస్ వరదాచార్యులు , కెఎల్‌రెడ్డిలు నేటి పాత్రికేయులకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్, వయోధిక పాత్రికేయ సంఘం, హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కె.ఎల్‌రెడ్డి, వరదాచారి శ్రద్ధాంజలి సభ నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు కేశవరావు, ఐజేయూ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయుడు, రవికాంత్‌రెడ్డి తదితరులు హాజరై వారిచిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు పాత్రికేయులు నీతిని జాయితీకి మారుపేరుగా జీవించారన్నారు. ఎదుటి వారి భావజాలం అర్థం చేసుకునేవారు తప్పా విమర్శించే వారు కాదన్నారు. పాత్రికేయ రంగం తొలినాళ్లలో ఇదనదరూ జర్నలిజంలోకి అడ్డుపెట్టి .. ఎన్నో కొత్త ప్రయోగాలు చేస్తూ ఆ రంగానికి వన్నె తెచ్చారన్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited Shivam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **SMT.KONDOJU AMRUTHAMMA, W/o. LATE KONDOJU ANJAIAH,** approached our client for finance and accepted to deposit her title deeds in respect of her property i.e. All that the Residential house bearing No.3-18, admeasuring 187 Sq.Yards, in which Ground Floor Plinth area of R.C.C. Roofing 900 Sq.fts, PTIN No.321010800218, Situated at Akulamailaram Village and Grampanchayat, Panjaguda Revenue, Kandukur Mandal, Ranga Reddy District and Bounded as follows:-NORTH: G.P.8'-0' Wide Road, SOUTH: House of Rulva Bhushan, EAST: G.P.21'-0'Wide Road, WEST: House of Ponna Bikshapathi, towards security for the loan availed by her. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will porceed with the transaction.

**Sd/- S.SRINIVAS RAO, A.SUPRIYA,**
Advocates
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad- 500 039
**Cell: 9948104019.**

## పీరంపల్లిలో పోడు భూములపై గ్రామసభ



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రాధిక

**పరిగి నవంబర్10,ప్రభాతవార్త :** పరిగి మండల పరిధిలోని పీరంపల్లిలో పోడు భూములపై సమస్యలపై సర్పంచ్ రాధిక అధ్యక్షతన గ్రామ సభ నిర్వ హించారు ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక మాట్లాడుతూ... అర్హులైన రైతులందరికీ పట్టాలిప్పిస్తానని త్వరలోనే పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజు, రెవె న్యూ అధికారులు,ఫారెస్ట్ అధికారులు,వార్డు మెం బర్స్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన రమేష్ మహారాజ్

-ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించండి



**బషీరాబాద్,నవంబర్ 10,ప్రభాతవార్త:** మల్కాన్ గిరి గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురు వారంతో నాలుగు రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా టి.పి.సి.సి రాష్ట్ర ఉపా ధ్యక్షులు రమేష్ మహారాజ్ దీక్షకు సంఘీభావం తెలిపారు.ఈ దీక్షలో నాయకులు మాట్లాడుతూ 350 మంది ఓటర్లు ఉన్న గ్రామాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారు.మల్కాన్ గిరిలో 650 మంది ఓటర్లు ఉన్నప్పటికి ఈ గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయలే దని ప్రభు త్వం తీరుపై విమర్శలు చేశారు.మల్కాన్ గిరి పంచాయతీ ఏర్పాటుకు అనుమతులు వచ్చేంతవరకు దీక్షను విరమించవద్దన్నారు.ఈ దీక్ష కొనసా గేంత వరకు తమ మద్దతు తప్పకుండా ఉంటుందన్నారు.బూత్ ఎన్ రోల ర్ గోపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి, కలల్ నర్సిములు గౌడ్,పెద్దముల్ జడ్పిటిసి ధారాసింగ్, ఉత్తమ్ చంద్,జనార్ధన్ రెడ్డి,లక్ష్మణ్ రావు,శ్రీకాంత్,నరేష్,భీమప్ప.గ్రామ మహిళలు అనంతమ్మ, అశమ్మ,ఎల్లమ్మ, వినోద,లక్ష్మి, వెంకటమ్మ. యు వకులు రవీందర్,శీను,ఎల్లేషం, బాలకృష్ణ,రామకృష్ణ, గోపాల్,మల్లేషం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు

**తాండూరు, నవంబరు 10, ప్రభాతవార్త :** లయన్స్‌క్లబ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లబ్ తాండూరు శాఖ అధ్య క్షులు జహీర్ అహ్మద్, కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్ తెలిపారు. లయన్స్‌క్లబ్ తాండూరు శాఖ ఆధ్వర్యంలో సాధూరాం కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ప్రతి 15రోజులకు ఒకసారి తాండూరు పట్టణంలోని డాక్టర్ సతీష్‌బాబు ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అవసరం ఉన్న వారికి కంటి ఆపరేషన్‌లు కూడ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఇందు లో భాగంగా గురువారం తాండూరులో 27మందికి కంటి పరీక్షలు నిర్వ హించడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా గత వారం పరీక్షలు నిర్వ హించిన 19మందికి కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్‌కు తీసుకువెళ్లడం జరిగిందని వివరించారు. గత వారం కంటి ఆపరేషన్ చేసిన 30మంది తాండూరుకు రావడం జరిగిందని తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా ఆపరేషన్ నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ తాండూరు శాఖ అధ్యక్షులు జహీర్ అహ్మద్, కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్‌తో పాటు కోశాధికారి యూసఫ్, విజన్ సెంటర్ చైర్మన్ ఓంప్రకాష్ సోమాని, సీనియర్ సభ్యు లు సల్లా దామోదర్, వినోద్‌జైన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వేరుశనగ పంటలో వచ్చే చీడపిడలను నివారించుకోవాలి : ఏఓ పద్మావతి



పంటలను పరిశీలిస్తున్న ఏఓ పద్మావతి.

**బొంరాస్‌పేట్,నవంబర్10,ప్రభాతవార్త ః** బొంరాస్‌పేట్ మండల వ్యవసాయ అధికారి పద్మావతి తుంకిమెట్ల, బోట్లో నితాండ,దేవులానాయక్‌తాండ గ్రామాలలో రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలను గురువారం నాడు పరిశీలించారు.రైతులు వేరుశనగ పంటలలో ఆకుముడత పురుగును గుర్తించడం జరిగిందన్నారు.ఈ పురుగు విత్తిన 15 రోజుల నుండి 45 రోజుల వ్యవధిలో ఉన్న పంటలపై ఆశించును పురుగు నివారణ కోసం క్లోరోఫైరిఫోస్ 500ఎంఎల్ లేదా ఏసిఫేట్ 300 గ్రాములు ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాల న్నారు.ఆకుమచ్చ తెగులు ఉన్నట్లు గుర్తించడమైనది అన్నారు.ఈ తెగులు ఎక్కువగా విత్తనశుద్ధి చేయకపోవడం వలన ఆకులపై నల్లమచ్చలు విత్తిన 30రోజుల వ్యవధిలో ఏర్పాడుతాయని అన్నారు.నివారణ కోసం క్లోరాం ట్రోనిలప్రోల్ 400గ్రాములు లేదా టెభ్యుకొనాజోల్ 200గ్రాములు ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్య క్రమంలో గ్రామరైతుబంధు అధ్యక్షులు అంజిల్‌రెడ్డి,ఏఈఓ హేమ,రైతులు పాల్గొన్నారు.

## కోటి దీపోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**పరిగి నవంబర్10,ప్రభాతవార్త :** కార్తీకమాసం సందర్భంగా పరిగిలో నిర్వహించబోతున్న కోటి దీపోత్స వ కార్యక్రమ ఏర్పాట్లను ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఏఎంసి చైర్మన్ సురేందర్,ఎంపిపి కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస ్కర్ మలిపెద్ది ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

-జాతీయ బీసీ సంఘం సభ్యులు రాజ్‌కుమార్

-6వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

**తాండూరు, నవంబరు 10, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాతీయ బీసీ సం ఘం సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం 11వ పీఆర్సీ కింద పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని తాండూరులో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె 6వ రోజుకు చేరింది. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు గురువారం బీసీ సంఘం నేతలు మద్దతు తెలిపారు. జాతీయ బీసీ సంఘం సభ్యులు రాజ్‌కుమార్‌తో పాటు రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి సయ్యద్ షుకూ ర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మధులత, తాండూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, తాండూరు మండల అధ్యక్షులు బసంత్‌కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్సు, నాయకులు రాము ముదిరాజ్, జుంటుపల్లి వెంకట్, మతిన్, మాధవ్, శ్రీనివాస్, మహిళా నాయకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రభుత్వం 11వ పీఆర్సీ కింద పెంచిన జీతాలను అమ





మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్ద తెలిపిన బీసీ సంఘం నేతలు

లుపర్చినా.. తాండూరు మున్సిపాలిటీలో గత 16నెలలుగా అమలు చేయక పోవడం దురదృష్టకరమని అన్నారు. అధికారులు, పాలకులు స్పందించి కార్మి కులకు పెంచిన వేతనాలు, పీఆర్సీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ సంఘం ఆద్వర్యంలో కార్మికుల ఉద్యమాన్ని మరింత ఉ ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయ కులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



-పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి

**చౌడాపూర్ నవంబర్10,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలే మళ్లీ అధికారంలోకి తీసుకువస్తాయని అన్ని రంగాలలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని మరికల్ గ్రా మంలో పలు కాలనీలో సిసి రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాల కు గురువారం శంకుస్థాపన చేశారు.అనంతరం మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...సంక్షేమ పథకాల లో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ,కల్యాణ లక్ష్మి,షాదీముబా రాక్ లాంటి పథకాలు పేద మహిళలకు కొండంత అండగా ఉన్నాయని తెలిపా రు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచే విధంగా పని చేస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్ కుమార్,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,చౌడపూర్ సర్పంచ్ రంగారెడ్డి,మరికల్ సర్పంచ్ పాండురంగయ్య,ఎంపిటిసి శంకర్,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజు,సీనియర్ నాయకులు హరికృష్ణ,రాజప్ప, ఎ.శివ కుమార్,నర్సిం లు,మొగులయ్య,యువ నాయకులు మఠం రాజశేఖర్, మందిపాల్ వెంకట్,మేఘ్య,శ్రీకాంత్ రెడ్డి,అశోక్,టిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హోమ్‌ల్యాండ్ వెంచర్‌లో భారీ వృక్షాలను కూల్చిన రియల్టర్లు

**-అనుమతులు లేకుండా భారీ వృక్షాలను కూల్చిన హోమ్‌ల్యాండ్ వెంచర్ యజమానులు**

**-వృక్షాలను కూలిస్తే చర్యలు తప్పవు అటవీశాఖ అధికారి ఇంద్రసేనా రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని అవ్‌టర్ రింగ్‌రోడ్డు పక్కన ఉన్న హోమ్ ల్యాండ్ వెంచర్‌లో భారీ వృక్షాలు కూల్చివేశారు. అటవిశాఖ అధికారులతో,మండల రెవెన్యూ అధికా రులతో ఏలాంటి అనుమతులు లేకుండా ధనార్జనే ద్యేయంగా నిబంధనలకు పాతరేసి భారీ వృక్షాలను కూల్చివేసారు.

**రెండు తాటి చెట్లు..రెండు వేప చెట్లు.. కూల్చివేసిన హోమ్‌ల్యాండ్ వెంచర్ నిర్వాహకులు.**

హోమ్‌ల్యాండ్ వెంచర్‌లో రెండు భారీ లాటి చెట్ల ను...రెండు వేప వృక్షాలను వేర్లతో పెకిలించారు.





అనుమతులు లేకుండా తొలగించిన భారీ వేప వృక్షం రెండు తాటి చెట్లను వేర్లతో పెకిలించి తీసివేసిన దృశ్యం

ఈవెకాకుండా ఇంకా చిన్న చిన్న చెట్లను సైతం వేర్ల తో పెకిలించి తీసివేసారు.సంవత్సర కాలంనుండి హోమ్‌ల్యాండ్ వెంచర్‌లో భారీ వృక్షాలను తీసివే స్తున్నారని కొంగరకాలాన్ గ్రామ ప్రజలు ఆరోపి స్తున్నారు.

**అనుమతులు లేకుండ వృఓఆలను తోలగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-ఇబ్రహీంపట్నం అటవీశాఖ అధికారి ఇంద్రసేనా రెడ్డి**

అనుమతులు లేకుండ వృక్షాలను తోలగిస్తే ఎంతటి వారైన ఉపేక్షించేదిలేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హోమ్‌ల్యాండ్ వెం చర్‌లో వృక్షాలను తోలగించడానికి ఏలాంటి అను మతులు తీసుకోలేదని చెప్పారు.అనుమతులు తీసు కోకుండ వృక్షాలను తోలగిస్తే వారిపై కేసులు నమో దు చేస్తామని ఇబ్రహీంపట్నం అటవీశాఖ అధికారి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# మహిళలు సరైన జాగ్రత్తలు పాటించడం లేదు

- గ్రామీణ ప్రాంతాలో అధిక శాతం పోషకాహార లోపాలు
- హెల్పింగ్‌హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమగ్ర ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం

**మహేశ్వరం, నవంబర్ 10, (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలో మహిళలు మరియు పిల్లల కోసం సమగ్ర ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వారు విప్రోకేర్ మద్దతుతో మహేశ్వరం మండలంలో నిర్వహించారు. మహే శ్వరం మండల పరిధిలోని కెసీ తాండ, కల్వకోలు, హర్షగూడ, అమీర్‌పేట్, కందుకూరు తదితర గ్రామాలలో సమగ్ర ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నామని ఫౌండేషన్ వారు తెలిపారు. అందులో భాగంగానే గురువారం మహేశ్వరం మండల పరిధిలోని కె.సి.తాండలో నిర్వహిస్తున్న సమగ్ర ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ ఆర్. సునీతనాయక్ గ్రామ సర్పంచి మోతీలాల్‌నాయక్, విప్రోకేర్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీ విశ్వనాథ్‌లతో కలిసి ప్రారం భించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ సునీతా నాయక్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు సరియైన పౌష్టికాహారం తీసుకోవడంలేదని, ప్రసవనంతరం సరియైన జాగ్రత్తలు పాటించడం లేదని అన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజారోగ్యంపై ఒక సర్వే నిర్వహించడం జరిగిందని, అందులో మహిళల్లో గణనీయమైన శాతం మంది సంతానోత్పత్తి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, గర్భాశయం(గర్భసంచి తొలగింపు) చేయించుకున్నారని,



మహిళలకు వైద్య సేవలు అందజేస్తున్న వైద్యులు

స్త్రీలు, పిల్లలలో రక్తహీనత కూడా చాలా సాధారణ సమస్యగా ఉన్నదని వైద్యు లు సూచిస్తున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని ఆమె కోరారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వా రు మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో వారానికి రెండు మొబైల్ క్లినిక్‌లను నిర్వ హిస్తామని, ఇది ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలను ఇంటి వద్దే అందిస్తా యని వారు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలకు, ప్రైమరీ కేర్‌తో పా టు, ప్రసవానికి ముందు, ప్రజవానంతరం సంరక్షణ, మహిళలో సంతానోత్పత్తి ఆరోగ్య సమస్య మరియు అసంక్రమిత వ్యాధులకు చికిత్స కూడా అందించబ డుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, వృద్ధులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల డిమాండ్స్‌ను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

-తాలుక అధ్యక్షులు నర్సిములు

**బొంరాస్‌పేట్,నవంబర్10,ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహసభ రాష్ట్రస్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా6 ప్రధాన ఆంశాలను చర్చించి తీర్మానించ డం జరిగిందని తాలుక అధ్యక్షులు నర్సిములు,ఉపాధ్యాక్షులు బాబయ్య నాయు డు అన్నారు.బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో గురువారం నాడు మండల అధ్యక్షులు తిరుపతయ్య నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వా రు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ తీర్మానించిన ముదిరాజ్‌ల అభివృద్ధి కోసం ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని ప్రభుత్వం వెంటనే అమోదించి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.ముదిరాజ్‌ల ప్రధాన ప్రధాన డిమాండ్స్ తెలంగాణ ఫి షరీష్ కార్పోరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు ముదిరాజ్‌లను బిసి'డి' గ్రూప్ నుండి బిసి'ఏ' గ్రూపులోకి మార్చాలి.వేయ్యి కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పా టు చేయడం,మత్స్య సంరక్షణ చట్టంను ప్రభుత్వం ఏర్పాటు చెయడం, మత్స్యశాఖకు 3వేల కోట్లు కేటాయించాలి.ప్రతి జిల్లాలో మత్స్యశాఖలు(సోసైటీ) ఫిషరీష్ సోసైటీలు ఏర్పాటు చేయాలి.ప్రభుత్వం ముదిరాజ్‌ల డిమాండ్లను అమోదించకుంటే ప్రభుత్వంకు వ్యతిరేకంగా పనిచేయాడానికి ముదిరాజ్‌లు సిద్ధంగా ఉన్నారన్నారు.నవంబర్ 21వ తేదిన ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండా అవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.వ్యతిరేకంగాఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు సిఎచ్ అనంతయ్య,ఉపాధ్యాక్షులు టీ కృష్ణ,కోశాధికారి అంజిలయ్య,సర్పంచ్ హన్మంతు,గ్రా అధ్యక్షులు అనంతయ్య, చందు,శివకుమార్,దస్తయ్య,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం నాయకులు

## బ్యాంకులు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి



ఘట్‌కేసర్‌లో అక్సిస్ బ్యాంకును ప్రారంభిస్తున్న ఎయిమ్స్ ఈడీ వికాస్‌బాటియా

**ఘట్‌కేసర్, నవంబర్ 10, ప్రభాతవార్త:** బ్యాంకులో వినియోగదారులకు ఉత్తమ సేవలందించాలని బీబీనగర్ ఎయి మ్స్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వికాస్‌బాటియా అన్నారు. ఘట్‌కేసర్‌లో గురువా రం ఆయన ఆక్సిస్‌బ్యాంకును ప్రారంభించారు. జాతీయరహదారి పక్కన పెట్రోల్ ఎదురుగా అధికారులు ఆక్సిస్‌బ్యాంకు 5,043వ శాఖను అందు బాటులోకి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఎయిమ్స్ ఈడి వికాస్‌భాటి యా ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కత్తిరించి బ్యాంకును ప్రారంభించారు. వినియోగదారులకు సిబ్బంది మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడం ద్వారా లావాదేవీలు పెరుగుతాయని ఆయన తెలిపారు. వాహన, బంగా రు, వ్యాపార ఋణాలు అందిస్తే వినియోగదారుల సంఖ్య పెరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి, బ్రాంచ్ మేనేజర్ గ్రీష్మరెడ్డి దొనల, డానో వాక్సిన్స్ కంపెనీ చైర్మన్ డి.సత్య నారాయణరాజు, ఎస్‌ఐ ఎం.విజయకృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు టిడి వ్యాక్సిన్‌ల అందజేత



విద్యార్థులకు టీడీ టీకాలు వేస్తున్న ఆరోగ ్య కార్యకర్త

**కొడంగల్,నవంబర్ 10ప్రభాతవార్త** కొడంగల్ జీసీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు టీడీ వ్యాక్సిన్ టీకాలను వైద్య సిబ్బంది వేశారు.10 నుంచి 16 సంవత్సరాల్లోపు విద్యార్థులకు ధనుర్వాతం,కంఠసర్పి(టీడీ-టెటానస్,డిప్తీరియా) వ్యాధుల నుంచి పిల్లలకు రక్షణ కల్పించే టీకాలు వేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీ. రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త చంద్రకళ తదితరులు టీకాలను వేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులు అబ్దు ల్‌హక్‌తో పాటు ఉపాధ్యాయ,బృంధం,అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

## నేడు ఉచిత దంతవైద్య చికిత్స శిబిరం

**కొడంగల్,నవంబర్ 10ప్రభాతవార్త** కొడంగల్ లయన్స్‌క్లబ్ అద్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత దంత వైద్య చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,కార్యదర్శి దాసప్పయాదవ్, కోషాధికారి వెంకట్‌రెడ్డి దేశ్‌ముఖ్‌లు తెలిపారు.వికారాబాద్ శ్రీసాయి డెంటల్ కాలేజి వైద్య బృంధం అద్వర్యంలో కొడంగల్ ప్రభుత ్వ ఆసుపత్రిలో ఉదయం 9ః30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకకు ఉచితంగా దంత వైద్య చికిత్సలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పంటి రోగులు ఉచిత దంత వైద్య చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు లోకూర్తి జయతీర్ధాచారీ,మురారి వశిష్ట,శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాతుర్మాస ముగింపు వేడుకలు

-పండరీపూర్ పుణ్యక్షేత్రానికి తరలిన ఆధ్యాత్మిక సభ్యులు



పండరీపూర్ క్షేత్ర దర్శనంలో ఆద్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు

**కొడంగల్,నవంబర్ 10ప్రభాతవార్త** కొడంగల్ పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి సభ్యులు బుధ వారం రాత్రి పండరీపూర్ పుణ్యక్షేత్రానికి తరలివెళ్ళారు.గత నాలుగు నెలలుగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి గురువారం రాత్రి 8గంటల నుంచి 12 గంటల వరకు ఆధ్యాత్మి సభ్యులు,భక్తుల నివాసాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఏడాది చాతుర్మాస పూజల ముగింపు కార్యక్రమంలో భాగంగా కార్తీకమాసంలో నదీ స్నానమాచరిస్తు పుణ్యక్షేత్రంలో స్వామివారిని దర్శించుకోవడం అచరణలో పెట్టుకున్నారు.ఈ క్రమంలో బుధవారం పట్టణం లోని శ్రీమహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహిస్తు పలు వాహనాలలో 41మంది సభ్యులు పుణ్యక్షేత్రానికి తరలివెళ్ళారు. గురువా రం వేకువజామున శ్రీవిఠలేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం తుల్జాపూర్ అంబాభవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహి స్తు చాతుర్మాస ముగింపు వేడుకలు జరుపుకున్నారు.

## మైబూసుభానీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లీం సోదరులు

**కొడంగల్,నవంబర్ 10ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా వెలసిన మైబూసు భాని దర్గాలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ అద్వర్యంలో ముస్లీం సోదరులు అబ్దుల్ జావిద్,సలీం,బాబా తదితరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి రానున్న కాలంలో కొడంగల్ ఎమ్మె ల్యేగా చూడాలని అల్లాను వేడుకున్నట్లు తెలిపారు.అలాగే వడ్డర్‌గల్లీ యూత్ అసోసియోషన్ అద్వర్యంలో స్ధానిక అంబేద్కర్ చౌరస్తాలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు,రావులపల్లి సర్పంచ్ రమేష్‌రెడ్డి,మిఠాయి రాజుల సమక్షం లో మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బాణసంచా కాలు స్తూ,స్వీట్‌లు పంచుతూ ఘనంగా నిర్వహించారు.

## విద్యార్థులకు వ్యాక్సినేషన్‌తోనే వ్యాధుల నివారణ



వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**బొంరాస్‌పేట్,నవంబర్10,ప్రభాతవార్త ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ అధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బాపల్లితాండలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు గౌరారం గోపాల్,డాక్టర్ పుష్పలత అన్నారు.10 నుండి 11 సంవత్సరాల విద్యార్థులకు గురువారం నాడు వాక్సి నేషన్ టీటీటీకా',డిపార్టియా ఒక మోతాదును వైద్యబృందం అధ్వర్యంలో ఇవ్వా డం జరిగిందన్నారు.ఈ వ్యాక్సినేషన్ ద్వార బాలబాలికలలో వచ్చే ధనుర్వాతం, కోరింత దగ్గు,వ్యాధుల ఎదుగుదల లేకుండా సహకరిస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో ఎఎన్ఎం పుస్పలత,అంగన్‌వాడి,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## 2కె రన్‌ను విజయవంతం చేద్దాం

**- ఏబీవీ మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో 13న 2కె రన్**

**షాద్‌నగర్, నవంబర్ 10, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ పరిధిలోని ఏబీవీ మల్టిస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 13న 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి పరిగి రోడ్డులోని ఏబీవీ ఆసుపత్రి వరకు 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని వారు తెలిపారు.